క్లుప్తంగా

డీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

హసన్‌పర్తి : డెమోక్రటివ్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాడూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఉషారాణి ,పి.ఉదయ్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా గోపగాని రాజయ్య, కార్యదర్శులుగా అజయ్, లలిత, జిల్లా కౌన్సిలర్స్‌గా సారంపాణి, అంజనీదేవి, ఎన్. భాస్కర్‌రెడ్డి, ఆడిట్‌కమిటీ కన్వీనర్‌గా రాజయ్య, కమిటీ సభ్యులుగా శ్రీనివాస్, శ్రీదేవి ఎన్నికయ్యారు.

టీఆర్‌పీఈఈయూ వరంగల్ డివిజన్ కమిటీ



అధ్యక్ష, కార్యదర్శులు రాజయ్య, దామోదర్

హన్మకొండ : తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ యూనియన్ వరంగల్ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోలి అనిల్ రెడ్డి తెలిపారు. అధ్యక్షుడిగా ఇల్లందుల రాజయ్య, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్.రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా జి.చరణ్ కుమార్, కోల రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా పీ.సీ.కె.చారీ, పి.ప్రవీణ్ కుమార్, పి.రాజేష్, వి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్.దామోదర్, అదనపు కార్యదర్శిగా ఎండి సాధిక్ పాషా, జాయింట్ సెక్రటరీగా పి.మణిదీప్, మహిళా ప్రతినిధిగా పోగుల హిమబిందు, కోశాధికారి ఎండీ.అక్బర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా లాదెల్ల భరత్ కుమార్ ఎన్నికయ్యారని వివరించారు.

6న రాములోరి కల్యాణం

ఖిలా వరంగల్ : వరంగల్ 35వ డివిజన్ పుప్పాలగుట్ట లోని ముత్యాలమ్మ దేవాలయంలో ఏప్రిల్ 6న శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు సామాజిక వేత్త ఎల్.శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ : హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 29న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీజీ ఎన్పీడీసీఎల్ హనుమకొండ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. రాజాజీనగర్, రంగ్‌బార్ వెనుక వైపు ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు పీఏసీఎస్ మహాసభ

ఖిలా వరంగల్ : మండల ప్రాథమిక వ్యవసాయ పరస్పర సహకార సంఘం భవనంలో ఆ సంఘ వార్షిక మహాసభను శనివారం నిర్వహించ నున్నట్లు సంఘ అధ్యక్షుడు కేడల జనార్ధన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమవుతుందన్నారు. ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ జగన్‌మోహన్‌రావు హాజరుకానున్నారని, ప్రతి సభ్యుడి విధిగా హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పుల్లా శ్రీనివాస్‌కు సన్మానం

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీ టెక్నికల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇటీవలే ఎన్నికైన డాక్టర్ పుల్లా శ్రీనివాస్‌ను కేయూ ఉద్యోగ సంఘం నేత మంద శ్యామ్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేశ్ మాటాడుతూ టెక్నికల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శ్రీనివాస్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు బొర్రా బిక్షపతి మాదిగ, ఎంఎస్ఎఫ్ కేయూ ఇన్‌చార్జ్ వడ్డెపెల్లి మధు, అధ్యక్షుడు కుమ్మరి శ్రీనాథ్, జిల్లా నాయకులు మంద భాస్కర్, బాధ్యులు రమేష్, గణేష్, ప్రసన్నకుమార్, ఉమేష్ పాల్గొన్నారు.

సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి



న్యూశాయంపేట : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు గ్రేటర్ వరంగల్, హనుమకొండ, కాజీపేటలోని పలు మసీద్‌ల ఎదుట శుక్రవారం నమాజ్ అనంతరం ముస్లింలు కుడిచేతికి నల్ల రిబ్బన్లు ధరించి శాంతియుత నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సవరణ బిల్లును అన్ని పార్టీలు, వివిధ సంఘాలు వ్యతిరేకిస్తున్నా ప్రధాని మోదీ మొండి వైఖరి అవలంబిస్తున్న విధానాన్ని పలు ముస్లిం సంఘాలు దుయ్యబట్టాయి. బిల్లును ఉపసంహరించుకునే వరకు తాము శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

కోటకు కొత్త సొబగులు

- ప్రగతి బాటకు ప్రణాళికలు
- కలెక్టర్, 'కుడా' చైర్మన్ పర్యటనతో చిగురిస్తున్న ఆశలు
- ఏకశిల పార్క్ విస్తరణ, గుండుచెరువు సుందరీకరణ


ఇటీవల కోటలో పర్యటించిన కలెక్టర్ సత్యశారద, 'కుడా' చైర్మన్ వెంకట్రాంరెడ్డి, అధికారులు

ఖిలా వరంగల్ : చారిత్రక ప్రసిద్ధి చెందిన కాకతీయుల రాజధాని ఖిలా వరంగల్ కోటకు మహర్దశ పట్టనుంది. దీంతో కోటకు కొత్త సొబగులు సంతరించుకోనుంది. ప్రపంచ పర్యాటకులు ఆకర్షించే స్థాయిలో తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో పర్యాటక అభివృద్ధికి బాటలు పడుతున్నాయి. అభివృద్ధితో స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాలతో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, కలెక్టర్ సత్యశారద చేపట్టిన పర్యటనతో అభివృద్ధిపై ఆశలు చిగురిస్తున్నాయి. ఎంపిక చేసిన ఏకశిల గుట్ట, గుండు చెరువు, రాతికోట అభివృద్ధితో పాటు అగర్త చెరువులో బోటింగ్ షికారు, ఏకశిల చిల్డ్రన్స్ పార్క్ సుందరీకరణ, కాటేజీల నిర్మాణం, శిల్పాలను వరస క్రమంలో పేర్చటానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కోటను మరింత అభివృద్ధి చేసి కొత్త అందాలు తీసుకురానున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. రూపొందించే ప్రణాళికలతో రాతి కోట చుట్టూరా పర్యాటకులు బోట్ షికారు చేయటం, సందర్శకులను ఆకర్షించే విధంగా పార్క్ విస్తరణ, గుండు చెరువు చుట్టూ పాత్‌వే నిర్మాణం. ఖుషిమహల్ పక్కనే ఉన్న స్థలం ఫుడ్‌కోర్టు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని కుడా చైర్మన్ తెలిపారు.

అగర్త చెరువులో బోట్ షికారు..

ఇప్పటి వరకు గుండు చెరువుకే పరిమితమైన బోటింగ్ రాతి కోట చుట్టూ అగర్త చెరువుల్లో పర్యాటకులు షికారు చేయనున్నారు. ఇటీవల కలెక్టర్, కుడా, టూరిజం జిల్లా అధికారులతో కలిసి 'కుడా' చైర్మన్ వెంకట్రాంరెడ్డి మధ్యకోటలో పర్యటించారు. చేయాల్సిన అభివృద్ధిపై ప్రతిపాదనలు సిద్ధంచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అభివృద్ధిపై నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి త్వరలో అందజేస్తామని ప్రకటించారు.

ప్రణాళికలు రూపొందిస్తున్నాం

పర్యాటక ప్రాంతాల సుందరీకరణ కోసం కోటను ఎంపిక చేశాం. ఒక్క రోజు టూరిస్ట్ ప్యాకేజీలో కోటను చేర్చాము. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే స్థాయిలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. ప్రకృతి ఒడిలో పర్యాటకులను మైమరిచిపోయే విధంగా అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆదేశించాం. ప్రభుత్వ అనుమతులతోనే అభివృద్ధికి త్వరలోనే శ్రీకారం చుడుతాం.

– ఇనుగాల వెంకట్రాంరెడ్డి, 'కుడా' చైర్మన్

పశువైద్యాధికారిపై వేటు

- 'వసూలు రాజా'పై సమగ్ర విచారణ

సాక్షి ఎఫెక్ట్..

హసన్‌పర్తి : మండల పశువైద్యాధికారి క్రాంతికుమార్‌పై వేటు పడింది. ఈ మేరకు ఆయనను మాణిక్యపురానికి బదిలీ చేస్తూ కలెక్టర్ ప్రావీణ్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మాణిక్యపురం పశువైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మాళవికను హసన్‌పర్తి మండల పశువైద్యాధికారిగా నియమించారు. ఇటీవల 'వసూల్‌రాజా' శీర్షికన 'సాక్షి'లో ప్రచురితమైంది. కథనానికి స్పందించిన కలెక్టర్ పశువైద్యాధికారి విజయ్‌భాస్కర్‌ని విచారణాధికారిగా నియమించారు. ఈ మేరకు స్థానిక రైతులపై విచారణ జరిపారు. రైతుల నుంచి వాంగ్మూలాన్ని సేకరించారు. సర్కార్ ఆస్పత్రికి వచ్చే మందులను సైతం బ్లాక్ మార్కెట్‌లోకి విక్రయిస్తున్నాడని రైతులు విచారణాధికారికి తెలిపారు. గాలికుంటు వ్యాధి నిరోధక టీకా నుంచి మొదలుకుని ప్రైవేట్ మెడికల్ షాపులకు ముందులు రాసి ఇస్తున్నాడని అధికారులకు విన్నవించుకున్నారు. నివేదికను కలెక్టర్‌తో పాటు పశుసంవర్ధకశాఖ డైరెక్టర్‌కు నివేదించారు. నివేదికను కలెక్టర్ పరిశీలించి డాక్టర్ క్రాంతికుమార్‌పై వేటు వేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

తల్లి, కూతురుకు అండగా సఖి


కాజీపేట అర్బన్ : మానసిక పరిస్థితి బాగాలేని తల్లిని, చిన్నారి కూతురుకు అండగా నిలిచి సఖి వన్ స్టాప్ సెంటర్ వసతిని కల్పించింది. సుబేదారిలోని సఖి వన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ హైమావతి కథనం ప్రకారం. సఖి టోల్‌ఫ్రీ నెంబర్ 181కు బుధవారం హనుమకొండ నయీంనగర్‌లోని రోడ్డు మీద ఓ మహిళ చిన్న పాపతో నిస్సాహాయ స్థితిలో ఉన్నట్లు సమాచారం వచ్చింది. సఖి సిబ్బంది, హనుమకొండ పోలీస్‌ల సాయంతో మహిళను, చిన్నారి పాపను సఖి సెంటర్‌కు తరలించి తాత్కాలిక వసతి కల్పించాం. మరుసటి రోజు గురువారం మహిళను విచారించగా తన మానసిక పరిస్థితి బాగా లేదని గుర్తించి చికిత్స నిమిత్తం డాక్టర్ల సూచనల మేరకు మిస్టరీ ఆఫ్ చారిటీలో చేర్పించాం. చిన్నారిని సీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో బాలసదనంలో చేర్పించాం. కార్యక్రమంలో సఖి సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భద్రకాళి ఆలయానికి కొత్తకుండలు అందజేత



హన్మకొండ కల్చరల్ : ఉగాదిని పురస్కరించుకుని శ్రీభద్రకాళి దేవాలయానికి తెలంగాణ శాలివాహన (కుమ్మరి) సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవునూరి రామ్మూర్తి, ప్రజాపతి, ఆధ్వర్యంలో శుక్రవారం మట్టితో తయారు చేసిన కొత్తకుండలను అమ్మవారి సన్నిధిలో అర్చకులు భద్రకాళి శేషుకు అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్రారపు కుమారస్వామి, ప్రజాపతి, గౌరవ అధ్యక్షుడు నాగరాజు, కోశాధికారి భాస్కర్, గోపన్నపల్లి, రాజేష్, భిక్షపతి, అన్నయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీడీయూలో ఫ్లాష్ మాబ్


డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

నయీంనగర్: ఆన్యువల్ ఫెస్ట్‌లో భాగంగా శుక్రవారం కిషన్‌పుర చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీలో నిర్వహించిన విద్యార్థుల ఫ్లాష్ మాబ్ అందరిని ఆకట్టుకుంది. విద్యార్థులు రంగురంగుల వేషధారణలతో పాటలకు డ్యాన్స్‌లు చేస్తూ అలరించారు. డీజే సాంగ్స్, ఫోక్ సాంగ్స్ పాటలకు నృత్యాలు చేసి ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా సీడీయూ కులపతి డాక్టర్ పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల మానసికోల్లాసానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ రవీందర్, ఏఆర్ గాదె రాంబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సంక్షిప్త సమాచారం

12న హనుమాన్ శోభాయాత్ర



నయీంనగర్: ఏప్రిల్ 12న హనుమాన్ శోభా యాత్ర వరంగల్ రంగశాయిపేట మహంకాళి దేవాలయం నుంచి హనుమకొండ పద్మాక్షి దేవా లయం హనుమద్గిరి వరకు శోభాయాత్ర బైక్ ర్యాలీ ఉంటుందని విశ్వహిందూ పరిషత్ వరంగల్ మహానగర అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, కార్యదర్శి వెలగందుల రాజు, భజరంగ్ దళ్ సంయోజక్ కొల్లూరు ఆదిత్య సాయి, వరంగల్ విభాగ్ సహకార్యదర్శి శ్రీరామ్ ఉదయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో పెళ్లి సునంద్, రామానుజన్, శ్రీకాంత్, నాగరాజు, అరవింద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తెలంగాణ గణితఫోరం డైరీ ఆవిష్కరణ



కేయూ క్యాంపస్: తెలంగాణ గణిత ఫోరం రూపొందించిన నూతన సంవత్సరం డైరీ 2025ని శుక్రవారం హనుమకొండలోని డీఈఓ కార్యాలయంలో డీఈఓ డి.వాసంతి ఆవిష్కరించారు. ఈ డైరీలో గణితశాస్త్రజ్ఞుల జీవిత చరిత్రలు, గణిత గుర్తులు, యూనిట్ కన్వర్షన్స్ ప్రాథమిక సూత్రాలు, ఫ్లోచార్టులు, లేబరేటరీ మాన్యువల్ అంశాలను పొందుపర్చడంతో గణితశాస్త్ర ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా డీఈఓ గణితఫోరం బాధ్యులను అభినందించారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి, కమ్యూనిటీ మొబలైజింగ్ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్‌రెడ్డి, ఉపగణాంక కోఆర్డినేటర్ రఘుచందర్, గణిత ఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తౌటం భాస్కర్, ప్రధాన కార్యదర్శి బోయినపెల్లి మహేష్, కోశాధికారి పుల్లూరు మల్లికార్జున్, రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

మట్టికుండలకు పెరిగిన గిరాకీ

కాజీపేట : వేసవి ఎండలు మండుతుండటంతో మార్కెట్‌లో మట్టి కుండలకు గిరాకీ పెరిగింది. వీటితో పాటు ప్రస్తుతం వివిధ ఆకృతుల్లో వచ్చిన మట్టిపాత్రలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. గుజరాత్‌లో తయారు చేసిన కుండలను నగరంలోని అనేక ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. మట్టి పాత్రల్లో చేసిన వంట రుచికరంగా ఉంటుందని, ఆరోగ్యకరమని నిపుణులు సూచిస్తున్నారు. ఫ్రిజ్‌లలో పెట్టే నీరు చల్లగా ఉన్నా అనారోగ్య సమస్యలకు కారణమవుతుందనే భావనతో ఇటీవలి కాలంలో చాలా మంది మట్టి కుండల వాడకం వైపు మొగ్గు చూపుతున్నారు.

రిలే నిరాహార దీక్షకు సీఐకి వినతి



మడికొండ : గ్రేటర్ పరిధిలోని 46వ డివిజన్ మడికొండ-రాంపూర్ గ్రామాల మధ్య ఉన్న డంపింగ్ యార్డు ద్వారా వచ్చే పొగతో ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని కోరుతూ 3 రోజుల పాటు మడికొండలో రిలే నిరాహార దీక్ష చేసేందుకు ముందస్తుగా మడికొండ సీఐ కిషన్‌కు శుక్రవారం అడ్‌హక్ కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఏప్రిల్ 7 నుంచి 9 వరకు రిలే దీక్ష చేపట్టనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అడ్ హక్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ డంపింగ్ యార్డుతో ప్రజలు శ్వాసకోశ, చర్మ సంబంధిత వ్యాధుల బారిన, ఆకస్మిక మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అడ్‌హక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చురుగ్గా సాగుతున్న పనులు

కాజీపేట : మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో శుక్రవారం కాజీపేట ఈద్గా మైదానంతో పాటు ఖబ్రస్థాన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ముస్లిం మైనార్టీ సంఘం పెద్దలు పరిశీలించారు. రంజాన్ పర్వదినం రోజు పట్టణంలోని ముస్లింలు భారీగా తరలి వచ్చి ప్రత్యేక నమాజు చేస్తుంటారు. ఈద్గా మైదానం అస్తవ్యస్తంగా ఉండడంతో కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ చేసిన విన్నపం మేరకు మున్సిపల్ అధికారులు మిషన్ల సాయంతో మైదానం చదును చేసే పనులను చేట్టారు. పనులను మున్సిపల్ సిబ్బంది రవి, అనిల్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు డబ్బులు చెల్లించాలి


కార్మికులతో మాట్లాడుతున్న ఉప్పలయ్య

హన్మకొండ అర్బన్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్మికులకు మేడారం, ఐనవోలు జాతరలో పని చేసినందుకు ప్రభుత్వం నుంచి రావాల్సిన డబ్బులు వెంటనే చెల్లించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ యూనియన్ సీఐటీయూ కార్యదర్శి ఉప్పలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ 49వ డివిజన్ పరిధిలోని రెవెన్యూ కాలనీలో మున్సిపల్ కార్మికులతో ఉదయం నిర్వహించిన సమావేశంలో ఉప్పలయ్య పాల్గొని మాట్లాడారు. మేడారం జాతర డబ్బులు అక్కడి కలెక్టర్ లేదా దేవాదాయ శాఖ అధికారులు చెల్లించాలని, అదేవిధంగా ఐనవోలుకు సంబంధించి కార్మికులకు రావాల్సిన డబ్బులు కూడా వెంటనే చెల్లించాలని లేని పక్షంలో కార్మికుల పక్షాన ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా వీఎంఆర్ కళాశాల వార్షికోత్సవం


ఫస్ట్ ర్యాంక్ సాధించిన వైష్ణవికి అవార్డు అందజేస్తున్న అతిథులు

మడికొండ: కాజీపేట మండలం రాంపూర్‌లోని వీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథి స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, ట్రెనింగ్ హైదరాబాద్ సెక్రటరీ ఎ.పుల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఎంఆర్ 31 సంవత్సరాల క్రితం స్థాపించి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించారన్నారు. వీఎంఆర్ రానున్న రోజుల్లో యూనివర్శిటీగా రుపాంతరం చెందుతుందన్నారు. ముందుగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేశారు. 2021–2024 విద్యా సంవత్సరంలో స్పోర్ట్స్, ఇతర రంగాల్లో రాణించిన విద్యార్థులకు అవార్డులను అందజేశారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను ఆకట్టుకున్నాయి. మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, సెక్రటరీ కరుణశ్రీ, వీఎంఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్లయ్య, ఎస్.రమణ, ఎ.పుల్లయ్య, హనుమంతరావు, పాల్గొన్నారు.

ఏప్రిల్ 6న హిందూ విజయయాత్ర


పోస్టర్ ఆవిష్కరిస్తున్న భద్రకాళి శేషు, వెంకటేష్‌గౌడ్

హన్మకొండ కల్చరల్ : శ్రీరామనవమిని పురస్కరించుకుని హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో హిందూ విజయయాత్ర (బైక్ ర్యాలీ) నిర్వహిస్తున్నామని సమితి అధ్యక్షుడు నాగపురి వెంకటేష్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం భద్రకాళి దేవాలయంలో ఆవరణలో ఆలయ అర్చకులు భద్రకాళి శేషుతో కలిసి వెంకటేష్‌గౌడ్ సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 6న ఆదివారం సాయంత్రం 4 గంటలకు శ్రీరాముడి 12 అడుగుల భారీ విగ్రహంతో కాజీపేట కడిపికొండ బ్రిడ్జి నుంచి విజయయాత్ర ప్రారంభమై కాజీపేట చౌరస్తా, సుబేదారి, పబ్లిక్‌గార్డెన్, హనుమకొండ చౌరస్తా, ఎంజీఎం చౌరస్తా, మహంకాళి బజార్, దుర్గేశ్వర ఆలయం వరకు ముగుస్తుందని తెలిపారు. రామ, అయ్యప్ప, హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రంజిత్, వెంకట్‌రెడ్డి, క్రాంతి, నిఖిల్, రవి, నవీన్, సురేష్ పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి


ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని

కాజీపేట: మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. రహమత్‌నగర్‌లోని ప్యారడైజ్ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం రాత్రి కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలువురు మత పెద్దలకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రూపాషా, తహసీల్దార్ బావుసింగ్, కార్పొరేటర్ విజయశ్రీరజాలీ, మీర్జా అజీజుల్లా బేగ్, మహమ్మద్ అబుబక్కర్, సుంచు అశోక్, పి.ఆంజనేయులు పాల్గొన్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ

హసన్‌పర్తి : మండలంలోని ముచ్చర్ల గ్రామంలో గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు వెంకటేశ్వర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో 20 మందికి రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరేళ్లుగా గ్రామంలోని నిరుపేద ముస్లింలకు కిట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు బాబు, అజిత, మహబూబ్, స్థానిక నాయకులు సూర ప్రమోద్, శ్రీధర్, సుమన్, శ్రవణ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు


నిధుల మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ : నగరంలోని 14వ డివిజన్ ఎస్ఆర్‌నగర్‌లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.50 లక్షలు మంజూరయ్యాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు తెలిపారు. శుక్రవారం దీనికి సంబంధించిన నిధుల మంజూరు పత్రాలను డివిజన్ పార్టీ అధ్యక్షుడు ఇంతియాజ్, గ్రామశాఖ అధ్యక్షుడు ముచ్చర్ల స్టాలిన్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏడాది వర్షాకాలం వచ్చిందంటే ఎస్ఆర్ నగర్ వాసులకు కంటి మీద కునుకు ఉండదన్న విషయాలను ఇంతియాజ్, స్టాలిన్‌లతో పాటు కార్పొరేటర్ తూర్పాటి సులోచనల అభ్యర్థన మేరకు ఈ నిధులను మంజూరు చేయించామన్నారు.

వైభవంగా కుంభాభిషేకం నిర్వహిస్తాం

- ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కృష్ణమూర్తి

ఖిలా వరంగల్ : సత్యనందస్వామిజీ ఆశీస్సులతో దత్త విజయానంద తీర్థస్వామీజీ వారి సమక్షంలో ఏప్రిల్ 2 నుంచి 4 వరకు శివనగర్ రామాలయంలో వైభవోపేతంగా కుంభాభిషేకం మహోత్సవం నిర్వహించనున్నట్లు సీతారామచంద్రస్వామి ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మంచాల కృష్ణమూర్తి తెలిపారు. శుక్రవారం శివనగర్‌లోని రామాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ ట్రస్ట్ సభ్యులతో కలిసి ఆయన కుంభాభిషేకం కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. రామాలయ, రామలింగేశ్వరస్వామి, లలితాదేవి, పంచముఖ ఆంజనేయ స్వామి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాల శిఖరాల స్థాపన చేసి 12 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో మహాకుంభాభిషేక మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథులుగా శ్రీదత్త విజయానంద తీర్థ స్వామిజీ, మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ సత్యశారద, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, నగర మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్లు హాజరవుతున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రావికంటి అశోక్, శ్రీరాంరాజేష్, యాదగిరి, నవీన్, సుధాకర్, వెంకన్న, ఆదేపు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు


ఉత్సవాల్లో స్వామివారి స్నానఘట్టం

రామన్నపేట : వరంగల్ మట్టివాడలోని వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఆరు రోజులుగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. మొదటి రోజు నుంచి శుక్రవారం వరకు ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆద్యంతం భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. చివరిరోజు స్వామి వారికి ప్రాతఃకాల ఆరాధన, సేవాకాలం బాలబోగం, శ్రీ లక్ష్మిహయాగ్రీవ ఇష్టి, మహాపూర్ణాహుతి, చక్రస్నానం, కుంభప్రోక్షణ వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఉత్సవ కమిటీ సభ్యులు ఇరుకుల్ల రమేశ్, కొత్త వెంకటకృష్ణ, పబ్బ విశ్వప్రసాద్, తోట నవీన్‌కుమార్, బెజగం రజనీకాంత్, పనేశ్, రాజన్న, నాగరాజు, సత్యనారాయణ, సర్వేశ్వర్‌రావు, రమేశ్, శ్రీనివాస్ ప్రత్యేక ఏర్పాట్లు ఎలాంటి అటంకాలు కలుగకుండా ఉత్సవాలను నిర్వహించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సువర్ణ

ఖిలా వరంగల్ : అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని స్థానిక కార్పొరేటర్ వేల్పుకొండ సువర్ణ సూచించారు. శుక్రవారం 37వ డివిజన్ తూర్పుకోటలో రూ. 25లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. స్మార్ట్ సిటీ నిధులతో అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో బోగి సురేశ్, దూడయ్య, చందర్, రఘు, రవికుమార్ పాల్గొన్నారు.